కర్నూలు | నంద్యాల వార్త

26 జనవరి , 2025 ఆదివారం పేజీలు 4

అవార్డు అందుకున్న కలెక్టర్ రంజిత్ భాష

: బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ఇచ్చిన సి ఎస్ విజయానంద్

కర్నూలు, జనవరి 25, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందుకున్నారు. శనివారం విజయ వాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈ అవార్డును అందుకున్నారు. బాపట్ల కలెక్టర్‌గా 2024 లో ఓటర్ల జాబితా తయారీ, సార్వత్రిక ఎన్నికల నిర్వహణ తదితర అంశాల్లో సమర్థవంతంగా పని చేసినందుకు ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ను బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ను అందచేసింది..

అవార్డు అందుకున్న కలెక్టర్ రాజకుమారి

: బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ ఇచ్చిన సి ఎస్ విజయానంద్

నంద్యాల,జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి: 2024 వ సంవత్సరంలో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎన్నికల నిర్వహణలో అత్యుతమ పనితీరు కనపరిచిన ప్రస్తుత జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ రాష్ట్రస్థాయి అవార్డును ప్రశంశ పత్రాన్ని బహుకరించారు. శనివారం అమరావతిలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో అవార్డును ప్రధానం చేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో అత్యుత్తమవిధులు నిర్వహించిన గుంటూరు జిల్లా అప్పటి జాయింట్ కలెక్టర్ మరియు మంగళగిరి రిటర్నింగ్ అధికారి ప్రస్తుత జిలా కలెక్టర్‌కు ఉత్తమ అవార్డు లభించింది.

ఫీల్డ్ అసిస్టెంట్.. హత్యకు మాకు ఎలాంటి సంబంధం లేదు..!

– ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్

ఆలూరు,జనవరి 25,ప్రభాతవార్త

మండల పరిధిలోని శుక్రవారం అరికెర గ్రామంలో జరిగిన ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్న హత్యకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శని వారం సాయంత్రం పట్టణంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో వీరభద్రగౌడ్ తనయుడు గిరిమల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ మాట్లాడుతూ అరికెర గ్రామంలో నిన్న జరిగినటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్న హత్య సంఘటన చాలా బాధాకరమన్నారు. ఇందులో భాగంగా ఈ హత్యకు మాకు ఎలాంటి సంబంధం లేదని మాపై లేనిపోని అబండాలు మోపితే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్య చేసిన వారు ఎవరైనా సరే వారికి శిక్ష పడాల్సిందేనని దానికి మేము దేనికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. కొంతమంది మా ఎదుగుదల చూసి ఓర్వలేక మాపై ఇలాంటి అబాండాలు మోపుతున్నారని మండిపడ్డారు. మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నకు ఆత్మ శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు. హత్యా రాజకీయాలు చేసే కుటుంబం మాది కాదని గతంలో తెదేపా ప్రభుత్వంలో ఐదేళ్లు ఆలూరు తెదేపా ఇంచార్జ్‌గా కొనసాగామని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశామన్నారు. ఆరోజు నుండి ఈరోజు వరకు ఏరోజు హత్యా రాజకీయాలను ప్రోత్సహించ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, రఘుప్రసాద్‌రెడ్డి, చైర్మన్ కిష్టప్ప,సాలేసాబ్, కొమ్ము రామాంజి,రామ్‌నాథ్ యాదవ్,తిమ్మయ్య, అంజినయ్య, ఉగాది రాము,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు టీడీపీలో.. ముసలం..!

- నామినేటెడ్ పదవులపై శ్రేణుల ఆసక్తి ..!
- పాత .. కొత్త వారంతా నేత ... ఆశీస్సుల కోసం ఎదురు చూపు..!
- కూటమి పాలన వచ్చినా.. కార్యాలయాలల్లో వైసీపీదే పెత్తనం.. సాగడంపై శ్రేణుల్లో నైరాశ్యం..!

రాష్ట్ర వ్యాప్తంగా నామినేటెడ్ పదవుల ఎంపిక.. ప్రక్రియ కార్యక్రమాలు దాదాపుగా పూర్తిగావచ్చిందనే చెప్పాలి. అన్ని జిల్లాలు,నియోజకవర్గాల సైతం కూటమి పార్టీలల్లో గుర్తింపు పొందిన వారందరికీ దక్కిన పదవులతో కూటమి ప్రభుత్వం జోష్ నింపింది. అయితే ఈ పదవుల ప్రక్రియలో మాత్రం కోడుమూరు నియోజకవర్గంకు ఇంత వరకు పదవుల ఊస్సేలేక పోవడం గమనార్హం. దీంతో కోడుమూరు తెలుగుదేశం పార్టీలో ముసలం ఏర్పడిందనే చెప్పాలి. పార్టీ ఆవిర్భావం నుంచి పని చేసిన క్యాడర్‌తో పాటు కొత్తగా పార్టీలో చేరిన వారు కూడా ఇక్కడ ఉన్న నామినేటేడ్ పదవులను ఆశించే వారిని గుర్తించి పదవులివ్వాలని కోరిన వారి అభ్యర్థనలపై నేత పచ్చజెండాను ఊపక పోవడంతో క్యాడర్ తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు సర్వత్రావ్యక్తం అవుతోంది. స్థానిక సంస్థలకు ఉండే పదవులను ఆశించే వారంతా ఇప్పటికే పలుమార్లు కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జు దృష్టికి తీసుకుపోయిన వారంతా నేత ఆశీస్సుల కోసం నిరీక్షిస్తున్నారు.

కోడుమూరు,జనవరి 25, ప్రభాతవార్త ః రాష్ట్రంలో పలు రకాల కార్పోరేషన్ పదవులు,కుల సంఘాల డైరెక్టర్ల స్థానాలను ఆయా నియోజకవర్గాలు పదవులు దక్కించుకున్న వారు న్నారు. తమకు రాష్ట్ర స్థాయి పదవులను ఆశించడం లేదు, కనీసం నియోజకవర్గ స్థాయిలో ఉండే వాటిల్లోనైనా తమను గుర్తించి అవకాశం కల్పించాలని కొందరు ..., అంతే గాక ఇటీవల చౌక డిపో దుఖాణాలకు ధరఖాస్తు చేసుకున్న వారికి ఇంకా ఎవరికి దుఖాణం ఇస్తున్నారనే విషయం ఇంకా ఒక క్లారిటి ఇవ్వక పోవడంపై మరికొం దరు విష్మయం చెందుతున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇలా నాటి నుంచి నేటి వరకు నేత వెంటే నడిచిన క్యాడర్ ఏదైన ప్రభుత్వ పరంగా పనులు చేయాలని అడిగే వారికి చూద్దాం.. చేద్దాం అంటూ తాత్సారం చేయడం తప్ప క్యాడర్ అడిగిన వెంటనే స్పందించడం లేదన్న విషయాలు నిర్లిప్తం చేసుకో వాల్సి వస్తోంది.

పదవుల పంపకాలపై .. కొనసాగుతున్న జాప్యం ః నియోజకవర్గ స్థాయిలో ఉన్న కోడు మూరు,లద్దగిరి సింగిల్ విండో, కోడుమూరు మార్కెట్ యార్డు స్థానాలకు ఆశపడే ఆశావాహులంతా ఎప్పుడెప్పుడా అనే విషయంపై క్యాడర్ అంతా ఎదురుచూస్తోంది. ఈ పదవుల పంపకాలపై ఇంకా జాప్యం చేయడంతో రెండవ స్థాయి లీడర్ షిప్‌ను నిర్వహించే వారంతా నిరుత్సాహాలకు లోనవుతున్నట్లు తెలిసింది. కాగా పలకరింపులో కూడా ఆ నేత సినియర్ క్యాడర్‌ను గుర్తించడం లేదన్న విషయాలు తెరవెనుక వారి మౌనాన్ని మదిలో నిర్లిప్తం చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయనేది తెలుస్తోంది. దీంతో ఇది వరకు ఆ పదవుల కోసం చూపిన ఉత్సాహం నేడు వారిలో కనిపించడం లేదనే చెప్పాలి. గత నెలల్లో జరిగిన సాగు నీటి సంఘాల ఎన్నికలపై చూపిన ఉత్సాహంను స్థానిక సంస్థల పదవుల ఎంపికపై కూడా చూపాలని కోరుతున్నట్లు ఆశావాహులు నేతను కోరుతున్నట్లు తెలుస్తోంది.

కూటమి పాలనల్లోనూ .. వైసీపీ పెత్తనంపై శ్రేణుల్లో నైరాశ్యం ః గత నలభైఏళ్ల కళను సాకారం చేసుకున్నామనే తృప్తి తప్ప ఇంకా నియోజకవర్గంలోని ఆయా మండలాలల్లో వైసీపీ పెత్తనం సాగడంపై శ్రేణుల్లో నైరాశ్యం మొదలైంది. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదైనా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని తాము అధికారులకు సూచిస్తే వాటిని ఖాతరు చేయడం లేదనేది కూడా శ్రేణుల్లో వాదన వినిపిస్తోంది. ఇలా కావడానికి ఇక్కడ గత ఐదేళ్ల నుంచి అన్ని శాఖలల్లో తిష్ట వేసిన అధికారులను స్థానం చెలనం జరగక పోవడంతోనే తెలుగు తమ్ముళ్ల నుంచి వస్తున్న వ్యతిరేకత రేకితిస్తున్న వాటిపై పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆటోను ఢీకొన్న.. మరోఆటో

- 10వ తరగతి విధ్యార్థిని మృతి
- శోకసంద్రంలో తల్లిదండ్రులు
- కేసు నమోదు చేసిన పోలీసులు

సౌళహళ్ళి(మంత్రాలయం),జనవరి 25,ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని సౌళహళ్ళి గ్రామ సమీపంలో శనివారం ఓఆటోను మరోఆటో ఢీకొన్న సంఘటన లో ఓ విధ్యార్థిని మృతి చెందింది. దీంతో విధ్యార్థుల తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగారు.మాధవరం పోలీసులు కేసు నమోదు చేశారు.మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు సుంకేశ్వరి గ్రామానికి చెందిన రోగయ్య,ఈరమ్మల కుమార్తె అనూష(16) పరమాన్‌దొడ్డి హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతోంది.అయితే యధావిధగా పాఠశాలకు వెళ్ళడానికి మాధవరంగ్రామానికి చెందిన ఓఆటో మాధవరం గ్రామంనుండి ఆదోనికి వెళ్ళేఆటోలో ఎక్కింది.ఈఆటోలో సౌళహళ్ళి గ్రామానికి చెందిన కొంతమంది విధ్యాధ్యార్థులు ఆటోలో ఎక్కు తుండగా అకసస్మాత్తుగా కర్ణాటకలోని రాయ చూరుకు చెందిన ఆటో ఆదోనికి వెళుతూ బల ంగా ఈఆటోను ఢీకొంది. ఈసంఘటనలో అనూష తీవ్రంగా గాయపడింది.మెరుగైన వైద్యం నిమిత్తం విధ్యార్థినిని ఆసుపత్రికి తరలిఎస్తుండగా మార్గ మధ్యంలోనే విధ్యార్థినిమృతి చెంది ంది.సమాచారం తెలుసుకున్న విధ్యార్థిని తల్లిదండ్రులు తమకుమార్తె మృతిచెందడంతో శోకసంద్రంలో మునిగారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జయహే..!

- సంపూర్ణ స్వరాజ్యం..గణతంత్ర దినం..

- నేడు 76వ రిపబ్లిక్ డే..

కోసిగి, జనవరి 25, ప్రభాతవార్త

"భారతదేశం సార్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపొంది నేటికి 75 ఏళ్లు నిండి, 76లోకి పడింది..

200 సంవత్సరాల ఆంగ్లేయుల పాలనలో పరిపాలనా విధానం వారి రాజ్యాంగం ప్రకారం జరగగా, స్వాతంత్ర్యానంతరం మన దేశాన్నిమనమే పరిపాలించుకునేందుకు రాజ్యాంగం తయారైంది.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది.. ఈ మేరకు ఆదివారం జిల్లా, రాష్ట్ర,దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు"

ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం విముక్తమై స్వతంత్ర దేశమైంది.. బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించిన 1947 భారత స్వాతంత్రం చట్టం కింద రాజ్యాంగ అధినేతగా 6వ జార్జి ప్రభువు, ఎర్ల్ మౌంట్ బాటన్ గవర్నర్ జనరల్ గానూ మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. మన దేశానికి స్వతంత్రంగా రాజ్యాంగం ఆనాటికి లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది. దేశ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947 ఆగస్టు 28న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారు. దీంతో అంబేద్కర్ అన్ని దేశాలలోని రాజ్య పరిపాలన గురించి క్షుణ్ణంగా పరిశీలించి మన దేశ రాజ్యాంగ ముసాయిదను రాజ్యాంగ సభకు అంటే తాత్కాలిక పార్లమెంట్‌కు సమర్పించారు.. దీనిని దాదాపు రెండేళ్ల పాటు 308 మంది సభ్యులు విపులంగా చర్చించి, సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేసారు. దానిని ఇంగ్లీషు, హిందీ భాషలలో చేతిరాతతో తయారు చేసి 1950 జనవరి 24న అందరు పెద్దలు సంతకాలు చేసి ఖరారు చేసారు. అలా తయారైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే "భారత గణతంత్ర" దినం 1950 జనవరి 26.. చారిత్రాత్మకంగా ఈ రోజుకు ఉన్న ప్రాముఖ్యం దృష్ట్యా జనవరి 26వ తేది గణతంత్ర దినంగా ఎంపిక చేసారు. భారత స్వాతంత్ర్యం పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ 1930లోనే పూర్ణ రాజ్య కోసం ప్రకటన చేసి ప్రతి సంవత్సరం జనవరి 26ను సంపూర్ణ స్వతంత్ర జయంతి దినోత్సవాన్ని జరపాలని జాతికి పిలుపునిచ్చిది. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ మంతటా వాడవాడలా ప్రజలు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి సంబరాలు జరుపుకొంటారు. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం 2 సంవత్సరాల, 11 నెలల, 18రోజులు. రాజ్యాంగ సభ 11సార్లు, 165రోజుల పాటు సమావేశమైంది. ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాయటానికే పట్టింది..భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. ఇందులో మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేసారు..1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. ఈ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంట్‌గా మారింది. మనకు స్వాత ంత్ర్యం వచ్చినా పాలన లేకపోవడంతో మనమే పాలన కొనసాగించే విధంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నేతృత్వంలో స్వయం పరిపాలన సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగింది.. ఆనాటి నుండి భారతదేశం 'సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర" రాజ్యంగా అవతరించబడింది. 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంట్ ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంట్ ఉనికిలో ఉంది..ఇదే ప్రస్తుతం మనం జరుపుకుంటున్న 76వ రిపబ్లిక్ డే వేడుకలు..

జాతీయ పతాకం: జాతీయ జెండా.. జాతిగౌరవానికి ప్రతీక దీని గురించి ప్రతి భారతీయుడికి తెలిసి ఉండాలి.. జాతీ గౌరవాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి విధి.. జాతీయ ముద్ర మూడు సింహాలు.. జాతియ పతాకం, త్రివర్ణ పతాకం.. ప్రతీ భారతీయుడు తన వ్యక్తిగత అభిప్రాయాలకు అతీతంగా పతాకాన్ని గౌరవించాల్సిందే.. మన జాతి గౌరవాన్ని నిలబెట్టేది, ఇనుమడింప

చేసేదే మన జాతీయ జెండా..జాతీయ జెండా గురించి తెలుసుకుంటే: త్రివర్ణ పతాకంలో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు మూడు సమాంతర అడ్డ పట్టీలుగా ఉంటాయి.. కాషాయం త్యాగనిరతికి, తెలుపు శాంతితత్వానికి, ఆకుపచ్చ సస్యశ్యామలానికి చిహ్నాలు..జాతీయ పతాకం పొడవు, వెడల్పులు 3:2 నిష్పత్తిలో ఉండాలి.. మధ్య నున్ను తెల్లరంగు పట్టీలో ముదురు నీలి రంగులో 24 ఆకులు(గీతలు) కలిగిన అశోక చక్రం ఉంటుంది..జాతీయ జెండా ఇలానే ఉండాలని పింగళి సూరయ్య రూపొందించిన దీనిని రాజ్యాంగంలో పొందుపరిచారు.. కావున ఎంతో మంది స్వాతంత్ర్య పోరాటయోదుల త్యాగఫలమైన జాతీయజెండాను గౌరవించడం ప్రతి భారతీయుడిది తక్షణ కర్తవ్యం..

యువ ఓటర్లు.. ఓటర్లుగా నమోదు కావాలి

: ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య

కర్నూలు, జనవరి 25, ప్రభాతవార్త : యువ ఓటర్లు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు కావాలని, అదే విధంగా ఓటర్లు అందరూ ఓటు హక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహిస్తున్న జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా అధికారులు, వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా 1950వ సంవత్సరంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. 2011వ సంవత్సరంలో మొదటి సారిగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25న నిర్వహించుకోవాలని క్యాబినేట్ లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గారు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఎవరి క్రింద బానిసత్వం ఉండకుండా మన దేశాన్ని మనమే పరిపాలించుకోవాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగం రూపొందించడానికి ఎన్నో సంప్రదింపులు, సమావేశాలు నిర్వహించి తయారు చేసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే వన్ బిలియన్ ఓటర్లు నమోదు అయ్యే అవకాశం ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 65 శాతం ఉందని, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతం ఓటింగ్ శాతం ఉందన్నారు. ఓటర్లుగా మన బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో భాగంగా జనవరి 5వ తేదీన పబ్లిష్ చేశామని, దానికి ముందు డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ రోల్, ఫైనల్ ఎలక్ట్రోల్ రోల్ తయారు చేసుకోవడం జరిగిందని, ఈ స్పెషల్ క్యాంపెయిన్ ల ద్వారా యువ ఓటర్ల నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు బిఎల్ఓలు ఏర్పాటు చేసి, సదరు కార్యక్రమంపై ప్రచారం కల్పించడం జరిగిందన్నారు. యువ ఓటర్ల క్రింద తప్పనిసరిగా నమోదు చేయాలనే సదుద్దేశ్యంతో ప్రాస్పెక్టివ్ ఓటర్లుగా (భావి తరాల) 17 సం.లు దాటిన వెంటనే నమోదు చేసుకుంటే 18సం.లు పూర్తి కాగానే ఓటర్ల జాబితాలో నమోదు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అందుకు ఫామ్6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు అయ్యే అవకాశం ఉంటుందని, ఎవరైనా చనిపోతే వారిని ఫారం7 తొలగించడం కోసం స్పెషల్ సమ్మరీ రివిజన్ చేసి ఎలెక్ట్రోల్ రోల్ పురిఫికేషన్ చేసుకోవడం జరుగుతుందని, అదే విధంగా ఫారం8 ద్వారా ఓటు హక్కును ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి షిఫ్ట్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ ఓటర్ల దినోత్సవంపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం వక్తృత్వ పోటీలు, వ్యాస రచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అదే విధంగా సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతుల ఓటర్లను శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, ఉపాధి కల్పన అధికారి దీప్తి, ఎన్నిక విభాగ సూపరింటెండెంట్ మురళీ, జి.పుల్లయ్య, కె.వి. సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, సిఎస్సి కాలేజీ ఆఫ్ ఫార్మసీ, ఎస్టీబీసీ, ఉస్మానియా డిగ్రీ కళాశాల, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు అనుభవం తోనే రాష్ట్రం ముందులేళ్ళుతోంది.

: సైతాన్ వైసీపీ పాలనలో ప్రజలు కష్టాలు పడ్డారు...

నంద్యాల,జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి: ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసి, ప్రకృతి సంపదను దొసుకెళ్లి ఖాళీ ఖజానాను అప్పగించిన సైతాన్ వైసీపీ జగన్ ను పాలనకు ప్రజలు చరమగీతం పాడారని, ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లే మళ్ళీ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకెళ్ళుతుందని సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ప్రజల నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వినతి పత్రాలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కొందరు చిల్లర దొంగల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు ప్రజా ప్రతినిధుల వద్దకు వస్తే వారికి సహాయం చేసేందుకు అక్రమాలకు పాల్పడుతున్నారని, ఇది మంచిది కాదన్నారు. ప్రజలు ఎంతో ఆశతో, సీఎం చంద్రబాబు పై నమ్మకంతో అధికారం ఇచ్చారని, వారి ఆశలు వొమ్ముచేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి టీడీపీ ప్రజా ప్రతినిధి, నాయకులు పనిచేయాలని బైరెడ్డి కోరారు.సీఎం చంద్రబాబుతో పాటు సీనియర్ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లాంటి వారందరు, ఎంపీల కృషితో అస్తవ్యస్థమైన రాష్ట్రానికి ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం ద్వారా తెచ్చి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని, రాష్ట్రం ఆర్థికంగా ముందుకు వెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం అన్నారు. సమస్యల సుడిగుండం నుంచి రాష్ట్ర ప్రజలను సీఎం చంద్రబాబు రక్షిస్తున్నారని, చంద్రబాబుకు అందరం అండగా ఉందాం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ శబరి, తాను జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అధికారుల ద్వారా దశలవారీగా ప్రజల వినతులకు పరిష్కారం చూపుతామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.



రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకోరావడమే టిడిపి ధ్యేయం

–ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

కర్నూలు అర్బన్, జనవరి 25, ప్రభాతవార్తః పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్‌మేళాలో ఇంటర్వ్యూలకు యువతీ యువకులు హాజరయ్యారు. కర్నూలు టౌన్ నంద్యాల చెక్‌పోస్టు నందు దేవి హాల్ నందు జరిగిన ఇంటర్వ్యూలకు 1400 మంది పాల్గొన్నారు. అమర రాజా గ్రోత్ కారిడార్ కంపెనీకి 800 మంది సెలెక్టు అవ్వగా మెడ్‌ప్లస్ ఫార్మ కంపెనీకి 200 మంది హాజరవ్వగా 50 మంది సెలెక్టు అవ్వడం జరిగిందని అమర్ రాజా మరియు మెడ్ ప్లస్ కంపెనీవారు తెలిపారు. ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి సెలెక్టు అయిన వారికి అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమలు రావడానికి టిడిపి ప్రభుత్వంలోనే ఎంతో అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం, ఐటి పరిశ్రమలు మన ఏపీకి తీసుకురావడానికి ఆయన ఎంతగానో కృషిచేస్తున్నారని ఇందులో భాగంగా ఇంత పెద్ద మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, పాణ్యం నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్ధన్‌రెడ్డి, పెరుగు పురుశోత్తమ్‌రెడ్డి కెవి సుబ్బారెడ్డి, పుల్లయ్య కళాశాల అధినేత, ప్రభాకర్ యాదవ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

:– ఆలూరు సివిల్ కోర్టు జడ్జి కట్టా హేమ

ఆస్పరి,జనవరి 25,ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆలూరు సివిల్ కోర్టు జడ్జి కట్టా హేమ అన్నారు. జాతీయ మహిళా కమీషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆద్వర్యంలో విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహించిన మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో ఆలూరు సివిల్ కోర్టు జడ్జి కట్ట హేమ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు,చిన్నారులు,వృద్ధులకు ప్రత్యేకంగా చట్టాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని అన్నారు. చిన్నారులు,బాలికలు, మహిళలపై ఎలాంటి అఘాయిత్యాలకు ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించేందుకు ఫోక్సో చట్టం ఉందన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆద్వర్యంలో పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు,నివారణ చట్టం,భేటీ బచావో బేటీ పడావో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సమావేశంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ మూలింటి రాధమ్మ,సీనియర్ న్యాయవాదులు రిసోర్స్ పర్సన్స్ శివలింగమ్మ,పద్మావతి,సునీత,సాహిద్,వెలుగు ఏపియం జానర్ధన్,అంగన్‌వాడి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ద్వీచక్ర వాహనదారుడు హెల్మెట్ దరించాలి

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి25,ప్రభాతవార్త: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు భాగంగా నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ మరియు ఆత్మకూరు డి.ఎస్.పి.రామాంజినాయక్ ఆదేశాల మేరకు ప్రతి ద్విచక్రవాహనదారుడు తప్పకుండా హెల్మెంట్ దరించాలని శ్రీశైలం ఓకటవ పట్టణ సర్కిల్‌ఇన్స్ పేక్టర్ జి.ప్రసాదరావు తెలిపారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా హెల్మెట్ వాడకంపై పోలిస్ అధికారులు,సిబ్బంది శ్రీశైలంలో బైక్ ర్యాలిని చెప్పట్టారు.ఈ ర్యాలిలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఓపెన్ కబడ్డీ పోటీలు

హొళగుంద,జనవరి 25,ప్రభాతవార్త: శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా హొళగుందలో అంతరాష్ట్రీయ ఓపెన్ కబడ్డీ పోటీలు ఫిబ్రవరి 7,8వ తేదీల్లో ప్రొఫెషనల్ మ్యాట్ మీద నిర్వహించబడునని నిర్వాహకులు దిడ్డి తిక్కస్వామి,జనసేన నాయకులు అశోక్,పవన్, మల్లికార్జున, దేవరాజులు తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీన ఉదయం 8గంటలలోపు ఎంట్రీఫీజు రూ.1000లు చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మొదటి బహుమతి రూ.30వేలు,రెండో బహుమతి రూ.20వేలు,మూడో బహుమతి రూ.10వేలు,నాల్గో బహుమతి రూ.5వేలు విజేతలకు అందచేయనున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రాజాపంపన్నగౌడ్ భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.

పంటను పరిశీలించిన ఉప-గణాంక అధికారి

జూపాడుబంగ్లా,జనవరి25,ప్రభాతవార్త: మండల పరిధిలోని మండ్లెం గ్రామంలోనిఇ పొలంలో ఉప-గణాంక అధికారి కె.రామాంజనేయులు పర్యటించి పప్పు శెనగ పంటను ప్రధాన్‌మంత్రి ఫసల్ భీమా యోజన పంట కోత ప్రయోగం పర్యవేక్షించారు. సర్వే నెంబర్ 684/2లో రైతు మాలిక్‌భా వేసిన పప్పుశెనగ పంట దిగుబడి లెక్కింపును 5.5 మీటర్ల ప్లాటులో పంట కోత ప్రయోగం నిర్వహించారు. ప్రయోగ ప్లాటులో 5.110 కేజీలు దిగగుబడి వచ్చినట్లుగా ఉప-గణాంకాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గణాంకాధిఇరి ఏ.హానుమంతు, పంటల భీమా ఏజెంట్ అజ్మాతుల్లా, యం.పి. ఈ.ఓ.లు అఖిల్, స్రవంతి, వి.ఆర్.ఎ.లు జగదీష్, వెంకటేష్, రైతు పాల్గొన్నారు.

విద్యార్థులు భారీ ర్యాలీ

దేవనకొండ,జనవరి 25,ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్ హెచ్ఎం ఉచ్చిరప్ప, కరస్పాండెంట్ రఘునాథ్‌ల ఆద్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న నాయకుల వేషాధారణతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో చిన్నపిల్లల వేషాధారణ చూపరులను ఆకట్టుకుంది. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న రాజకీయ నాయకుల వేషాధారణ విద్యార్థులను పలువురు ప్రశంసించారు. చిన్నపిల్లల వేషాధారణలో భారతమాత,మహాత్మగాంధీ, అంబేద్కర్,జవహర్‌లాల్ నెహ్రూ,ఝాన్సీ లక్ష్మీభాయి, భగత్‌సింగ్, నేతాజీ,సుభాష్ చంద్రబోస్, ఇందిరాగాంధీ,రుద్రమదేవి,సర్దార్ వల్లబాయ్ పటేల్, వివేకానందుడు, మధర్‌థెరిస్సా , కస్తూరిబా, గాంధీ సరోజినీ నాయుడు, ఈ ర్యాలీలో ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీసులు దస్తగిరి,చెన్నయ్య,ఉపాధ్యాయులు రంగస్వామి,స్రవంతి,లక్ష్మీదేవి,శ్రావణి, హేమలత,ఉషారాణి, మహేశ్వరి,శాంతి, లక్ష్మీ, గాయత్రి,భవాని, రామేశ్వరి,శ్రీదేవి, సునీత,పరమేశు, భాష తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో నేటి బాలబాలికలు ముందుకు రావాలన్నారు. జాతీయ నాయకుల స్ఫూర్తి నేటి యువతకు ఎంతో అవసరమన్నారు. ప్రతిఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలన్నారు.

నేడు దేశవ్యాప్త నిరసన జయప్రదం చేయాలి

పత్తికొండ,జనవరి 25,ప్రభాతవార్త: నేడు రిపబ్లిక్‌డే సందర్భంగా కేంద్ర కార్మిక,రైతు సంఘాల దేశవ్యాప్త నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి, సిఐటియు, రైతుసంఘం తాలుక అధ్యక్ష,కార్యదర్శులు రంగన్న,గోపాల్, నెట్టెకంఠయ్య,సురేంద్రకుమార్, కారన్న, సిద్దయ్యగౌడ్, రంగారెడ్డి,సిపిఐ,సిపిఎం మండల కార్యదర్శులు రాజాసాహెబ్,వెంకటేశ్వర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక చదువుల రామయ్య భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐట ీయుసి తాలుక ఉపాధ్ యక్షులు రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

18సం॥లు నిండిన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

దేవనకొండ,జనవరి 25,ప్రభాతవార్త: 18సం॥లు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ లోకేశ్వరరావు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం దేవనకొండలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదన్నారు. కావున యువత ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ దాదావలి,సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,జడ్పి హైస్కూల్ హెచ్ఎం మద్దిలేటి పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్న మృతి బాధాకరం..!

:– ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప

ఆలూరు,జనవరి 25,ప్రభాతవార్త: మండల పరిధిలోని అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్న మృతి బాధాకరమని ఆలూరు జనసేన ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను వేటకొడవళ్లతో దారుణ హత్య చేయడం చాలా బాధాకరమన్నారు. ఎన్‌డిఏ మరియు జనసేన పార్టీ ఇలాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహించమని తీవ్రంగా ఖండించారు. అనేక సందర్భాల్లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ దోషులు ఎలాంటి వారైనా కఠినంగా శిక్షించాలని చట్టం సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారన్నారు. ఇలాంటి దారుణ ఘటనలు ఎంతో బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఏవైన మనస్పర్థలుంటే వాటిని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి కానీ ఇలా హత్యల వరకు తీసుకురావడం అనేది సమాజానికి ఎంతో ప్రమాదకరమన్నారు. ఈ ఘటనలో దోషులపై చట్టం తప్పనిసరిగా తనపని చేస్తుందన్నారు. ఇలాంటి సందర్భాల్లో ఇరువురి కుటుంబాలు రోడ్డున పడతాయనిపిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. ఈరన్న ఆత్మకు శాంతి కలగాలని వెంకప్ప ప్రార్థించారు.

గురురాజ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆధ్వర్యంలో రన్ ఫర్ రిపబ్లిక్ డే

నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్తః నంద్యాల పట్టణంలోని శ్రీ గురురాజ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి విద్యార్థులకు నింపేలా గురురాజ పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలిరెడ్డి పర్యవేక్షణలో రన్ ఫర్ రిపబ్లిక్ డే ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో 350 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎస్డీఓపి మండజావలి అల్పోన్స్ పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.జి.రవికృష్ణ, గురురాజ ఇంగ్లీషుమీడియం పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలిరెడ్డి, విద్యార్థుల్లో ఉద్యమ భావాన్ని నింపేందుకు శ్రీ గురురాజ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఆనందాన్ని కలిగించిందని ఇంత మంది విద్యార్థులు ఈకార్య క్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన శ్రీగురురాజ పాఠశాల యాజమాన్యాన్ని, డైరెక్టర్ పి షేక్షావలిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ రన్ ఫర్ రిపబ్లిక్ డే కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

నంద్యాల అర్ధరాత్రి కత్తిపోట్ల కళ కళం

నంద్యాల, జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి: నంద్యాల పట్టణంలో శుక్రవారము రాత్రి చాలా పొద్దు పోయిన పిదప ముగ్గురు వ్యక్తుల మద్య ఘర్షణ చోటు చేసుకెఉని కత్తి పోట్లతో పోడుచుకునే స్థాయికి చేరుకుంది. వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలో శుక్రవారము రాత్రి 11.30నిమిషాల ప్రాంతంములో అస్పరా బార్‌లో ముగ్గురు వ్యక్తుల మద్య మద్యం సేవిస్తు ఘర్షణ చోటు చేసుకున్నట్లు సమాచారము అయితే నలుగురు కలిసి మద్యం సేవిస్తు ఘర్షన పడినట్లు తెలుస్తోంది. అయితే బాదితుగు పోలీసుకు ఎలాంటి పిర్యాదు ఇవ్వక పోవడము విశేషముఅయితే బాదితునికి సంబందించి ట్రావెల్స్‌కు సంబందించి కార్ల బాడుగ విషయమై ఘర్షణ చోటు చేసుకున్నట్లు సమాచారము.

రెండు గడ్డివాములు దగ్ధం

– రూ.50వేలు నష్టం

కొలిమిగుండ్ల, జనవరి25, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి కొండ కింద ఉన్న కాలనీలో తాలూరి నరసింహుడు పది గేదెలను పెట్టుకుని పాల వ్యాపారం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. అయితే ఆయన అభివృద్ధి చెందుతాడనే ఉద్దేశ్యంతో గడ్డివాములు కాల్చివేస్తే గేదెలను అమ్ముకుని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టాలనే ఉద్దేశ్యంతో గుర్తు తెలియని వ్యక్తులు రెండు గడ్డివాములకు నిప్పుపెట్టారని బాధితుడు తెలిపారు. ఈ ప్రమాదంలో రూ.50వేలు నష్టం జరిగిందని నరసింహుడు కన్నీటి పర్యంతమయ్యారు. అయితే గడ్డివాములు దగ్ధమైన విషయం తెలిసిన వెంటనే బనగానపల్లె నుండి రెండు ఫైరింజన్లు, రామ్‌కో సిమెంట్ పరిశ్రమకు చెందిన ఒక ఫైరింజన్ ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పినప్పటికి గడ్డివాములు మొత్తం అగ్నికిహుతై బూడిదయ్యాయి. ప్రభుత్వం నుండి రూ.50వేలు నష్టపరిహారం అందే విధంగా ప్రజాప్రతినిధులు కాని, అధికారులుకాని కృషిచేయాలని బాధితుడు కోరుతున్నారు.

సబ్‌జైలును తనిఖీ చేసిన జిల్లా రెండో అదనపు న్యాయమూర్తి

– ఖైదీలకు అందుతున్న సేవలపై ఆరా

ఆదోనిలీగల్, జనవరి25, ప్రభాతవార్త: ఆదోని పట్టణంలోని స్పెషల్ సబ్ జైలును శనివారం జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ సందర్శించారు. సబ్ జైలులోని పరిస్థితులను, భోజన వసతి, స్టోర్ రూమ్, కిచెన్‌ను తనిఖీ చేశారు. ఖైదీలకు ఏవైనా అవసరాలు, సమస్యలు ఉన్నట్లయితే మండల న్యాయసేవాధికార సంస్థ వారి దృష్టికి తీసుకురా వాలన్నారు. దాని ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి, అన్ని విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని ఖైదీలకు సూచించారు. క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు వచ్చి ఉంటారని, ఇకనైనా మంచిగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ నజీర్‌అహ్మద్, సబ్‌జైలు న్యాయవాది ఆనంద్ ఉన్నారు.

లెక్చరర్ రవికుమార్‌పై చర్యలు తీసుకోవాలి

– ఏఐఎస్ఎఫ్ ఆదోని పట్టణ ట్రెజరర్ శేఖర్

ఆదోనిలీగల్, జనవరి25, ప్రభాతవార్త; పెళ్లి చేసుకుంటానని ఇంటర్ చదువుతున్న విద్యార్థినిని వాడుకుని వదిలేసిన లెక్చరర్ రవికుమార్‌పై ఇప్పటివరకు పోలీసులు చర్యలు తీసుకోలేదని ఏఐఎస్ఎఫ్ ఆదోని పట్టణ ట్రెజరర్ శేఖర్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదోనిలోని జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్మీడియెట్ చదువుతున్న పి.అలింబి అనే విద్యార్థిని కౌతాళ జూనియర్ కళాశాల సివిక్స్ లెక్చరర్ రవి శారీరకంగా వాడుకుని, పెళ్లి చేసుకోమంటే చేసుకోను అని చెప్పి మాట దాట వేస్తున్నాడన్నారు. ఈ విషయంపై కౌతాళంలో సీఐకు ఎఫ్ర్యాదు చేసేందుకు వెళ్తే అక్కడ ఫిర్యాదు తీసుకోవడం లేదన్నారు. దీంతో ఆదోని సబ్‌కలెక్టర్‌కు ఎఫ్ర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసును ఆదోని డీయస్పీకి అప్పగించడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు లెక్చరర్ రవికుమార్‌ను అరెస్టు చేయలేదన్నారు. పోలీసులు కేసు విచారణ చేపట్టి బాధ్యుడైన లెక్చరర్ రవికుమార్‌ను అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు నిబంధనలు తప్పక పాటించాలి

చాగలమర్రి, జనవరి 25, ప్రభాతతవార్తః వాహన చోదకులు ప్రతిఒక్కరు తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే టోల్‌ప్లాజా ప్రాజెక్టు హెడ్ మదనమోహన్ తెలిపారు. శనివారం 36వ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా చాగలమర్రి పట్టణంలోని పలు వీధుల గుండా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా జాగ్రత్తగా ప్రథమచికిత్సలో భాగంగా సిపిఆర్ విధానాన్ని ప్రజలు తెలుసు కోవాలన్నారు ప్రధాన కూడలిలోని గాంధీ సర్కిల్ వద్ద రోడ్డు భద్రత సూచనలు సలహాలు ఇచ్చి ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత మనందరిది కనుక జాగ్రత్తలు పాటించి ప్రతిఒక్కరు లైసెన్స్‌లుకలిగి ఉండాలని చాగలమర్రి పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ శంకర్ తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ సేఫ్టి మేనేజర్ ఖాదర్ వలి, రూట్ అపరేషన్ మేనేజర్ నరేష్‌రెడ్డి, అరుణ్‌రాజ్, కుతుబుద్దిన్ బాషా, టోల్‌ప్లాజా మేనేజర్ ప్రదీప్, ఇంచార్జీ పారామెడికల్ అబ్దుల్ కలాం, పెట్రోలింగ్ ఆఫీసర్ గోవర్ధన్, టీమ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి కొళాయిలు ప్రారంభం

చాగలమర్రి, జనవరి 25, ప్రభాతవార్తః స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మంచినీటి కొళాయిలను 4వఎంపిటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు ఆ పాఠశాల ఎస్ ఎంసి చైర్మన్ జల్లా గౌస్‌లు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు తాగునీటి కోసం ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ట్యాంకర్‌ను ఏర్పాటుచేసి కొళాయిలను బిగించారు. పాఠశాలలో 1200 మంది విద్యార్థులు ఉండడంతో తాగునీటి కోసం ఇబ్బందులు పడేవారని ఇప్పుడు ఆ సమస్య తీరిందని ఆ పాఠశాల హెచ్ఎం ఐడికే శాస్త్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేష్, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి,సురేష్ అప్ప, మహాబూబ్ బాషాలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పడకేసిన అపరిశుభ్రత

–గ్రామాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి

ఉయ్యలవాడ, జనవరి 25, ప్రభాతవార్తః గ్రామాలు అపరిశుభ్రతగా నిలయాలుగా మారుతు న్నాయి. ఎక్క డికక్కడ మురుగుపేరుకు పోవడంతో రాకపోకలకు జనాలు ఇబ్బందులు పడుతున్నారు. మురికినీరు ఎక్కువగా ప్రవహిం చడం చేత దోమలు విజృంబిస్తుం డడంతో గ్రామాల్లోని ప్రజలు రోగాలబారిన పడుతు న్నారు. కొన్ని గ్రామాల్లో మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుంది. మరికొన్ని గ్రామాల్లోని బిసి, ఎస్సీ కాలనీ రహదారులు మురుగునీటితో నిండిపోయాయి. ఆర్ పాంపల్లె గ్రామంలో ఉన్న బీసీ కాలనీపై ప్రవహిస్తున్న మురుగునీరు వల్ల బైకులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. ఈమురికి నీటిని ఇప్పటికైనా అధికారులు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాడీ డోనేషన్‌కు స్వచ్ఛదంగా ముందుకు వచ్చిన దంపతులు

కర్నూలు హాస్పిటల్, జనవరి 25, ప్రభాతవార్తః బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామంలో కాపురం ఉంటున్న దినేష్ శంకుతల దంపతులు వారి మరణాంతరం తమ బాడీలను వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం కర్నూలు మెడికల్ కళాశాల వారు ఉపయోగించుకోవచ్చని తెలుపుతూ తమఅం గీకార పత్రాన్ని శనివారం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మకు అందజేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కెచిట్టి నరసమ్మ మాట్లాడుతూ స్వచ్ఛదంగా బాడి డోనేషన్‌కు ముందుకు రావడం అన్నది గొప్ప విషయమని వారిని అభినందించారు.బాడీ డోనేషన్‌అనేది ఒక గొప్ప కార్యక్రమమని వ్యక్తుల మరణాంతరం వారి కుటుంబ సభ్యుల అంగీకారంతోనే ఈప్రక్రియ నిర్వహి స్తామని తెలిపారు. వైద్యవిద్యార్థులకు ఎంతోఉపయోగపడుతుందన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లపై దాడులను అరికట్టాలి

ఆస్పరి,జనవరి 25,ప్రభాతవార్త: ఫీల్డ్ అసిస్టెంట్లపై దాడులను అరికట్టాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ,సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షిలు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు కార్మిక సంఘాల ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లపైన రాజకీయ జోక్యం చేయరాదన్నారు. ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి రంగస్వామి,సిఐటియు మండల కార్యదర్శి రామాం జనేయులు,ఎస్ఎఫ్ఐ నాయకులు మసాల రవి,రజక సంఘం మండల కార్యదర్శి ఈరన్న, చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

సామాన్యుడి వజ్రాయుధం ఓటే

తుగ్గలి,జనవరి 25,ప్రభాతవార్త: సామాన్యుడి వజ్రాయుధం ఓటే అని తుగ్గలి తహశీల్దార్ రమాదేవి అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు,అధికారులు ర్యాలీ చేపట్టారు. ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించి విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ఓటును ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి నాగరాజు,విఆర్ఓలు నవీద్‌పటేల్,కాశీ రంగస్వామి,స్వరూప్ తిమ్మయ్య,బిఎల్ఓ వినోద్,హెడ్మాస్టర్ బాబురావు,పిఈటి చందునాయక్,విఆర్ఏ హంపయ్య తదితరులున్నారు.ఉత్తమ ప్రదర్శన చూపిన బిఎల్ఓలకు ప్రశంసపత్రాలుఆదోని,జనవరి 25,ప్రభాతవార్తజాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు మరియు పోలింగ్ కేంద్రాలలో ఓటు నమోదు కార్యక్రమంలో ఉత్తమంగా ప్రదర్శన చూపిన బిఎల్ఓలకు ప్రశంసపత్రాలను సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అందచేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి భీమాస్ సర్కిల్ నందు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు,కమీషనర్ ఎన్నికల ఉప తహశీల్దార్ గాయత్రి,ఉప తహశీల్దార్ వలిభాష తదితరులున్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవంపై అవగాహన

కర్నూలు అర్బన్, జనవరి 25, ప్రభాతవార్తః 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రజా స్వామ్య పరిరక్షణకు ఓటు ప్రజాయుధమని కలూ్లరు ఎంపీడిఓ నాగశేషాచలరెడ్డి తెలిపారు. శనివారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఓటును ప్రతి ఒక్కరువినియోగించుకోవాలని దేశంలో ప్రతి నాయకులను ఓటు ద్వారా ఎన్నుకునే హక్కును ఒక ఓటరుకు మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నగేష్, ఎంపీడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైంది

–ఎమ్మార్వో మల్లిఖార్జునరావు

రుద్రవరం, జనవరి 25, ప్రభాతవార్తః ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతిఒక్క ఓటరు సమర్థవంతంగా వినియోగించుకోవాలని తహశీల్దార్ మల్లిఖార్జునరావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు 15వ జాతీయ ఓటర్ల దినోత్స

చదువు అన్ని సమస్యలకు పరిష్కారం..

:-ఆడపిల్లని చదివించండి..
:-బాల్య వివాహాలు చేయకండి..
:-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన..

కోసిగి, జనవరి 25, ప్రభాతవార్త: ప్రతి తల్లి తమ ఇంట్లో ఆడపిల్లను చదివించాలని, ముఖ్యంగా చదువు అనేది అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, ఆదోని ప్రిన్సిపల్జూనియర్ సివిల్ జడ్జి అర్చన పేర్కొన్నారు..శనివారం కోసిగిలోని మండల సమావేశ భవనంలో ప్రముఖ న్యాయవాది, రజక సంక్షేమ కార్పొరేషన్రాష్ట్ర చైర్ పర్సన్ సావిత్రి అధ్యక్షతన జాతీయ మహిళా కమీషన్, జాతీయ న్యాయసేవాధికార సంస్థ నేతృత్వంలో విధాన్ సమాధాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రాలయం ప్రాజెక్టు అధికారిణి నాగమణి, ఎస్ఐ చంద్రమోహన్, ఎంపీడివో వెంకటేశ్వర్లు హాజరయ్యారు.. అంతకు ముందుగా జ్యోతి ప్రజ్వాలన చేసి మహిళా చట్టాలు వాటి అమలుపై ప్రతిజ్ఞచేయించారు. ఈ సందర్భంగా జడ్జి అర్చన మాట్లాడుతూ గ్రామాల్లో అవగాహన లేని మహిళలు తమ పిల్లలు చేతికొచ్చిన వెంటనే వారిని పనిలోపెట్టి చదువుకు దూరం చేస్తున్నారని, అంతేకాక చిన్న వయస్సులోనే వివాహాలు చేస్తూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్నారన్నారు.అందుకే బాల్య వివాహాలను వ్యతిరేకించాలన్నారు.చట్టాలు మహిళలకు అందు బాటులో ఉన్నాయని, వాటిని ప్రతి మహిళ ఉపయోగిం చుకోవాలని, ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అవాంఛనీయ సంఘటనలను ప్రతిఘటించేందుకు అందరూ ముందుకు రావాలన్నారు..గృహ హింసకుపాల్పడే వారిని ఉపేక్షించవద్దని, బాల్యవివాహాలు చేస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలనా న్నారు. ఏది ఏమైనప్పటికి ఆడపిల్లలు ఎంత చదువుతారో అంతవరకు చదివించాలని. వారు తమ సొంతంగా నిలుదొక్కుకునే వరకు వారిని అభ్యంతరపరచరాదని సూచించారు..ఏమైన చట్టపరమైన సమస్యలుంటే పోలీసులకు గానీ, కోర్టుకు గానీ ఫిర్యాదు చేసుకో వాలని తెలిపారు.ఈ సదస్సులోఆదోని న్యాయవాదులు జక్కనిగేని వెంకటేశ వ్రర్లు, లోకేశ్, న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధులు మేరి, అంగన్వాడి సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి. కాత్యాయిని, వెలుగు ఏపి యం సత్యమ్మ, పొదుపు గ్రూప్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

ఎమ్మెల్యే ఆదేశాలతో ఖాజీపుర సమస్యలపై దృష్టి

ఆదోని అర్బన్,జనవరి25,ప్రభాతవార్త: నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఆదేశాల మేరకు పట్టణంలో ఖాజీపుర కాలనీలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించినట్లు బిజెపి నాయకుడు మధుసూదన శర్మ తెలిపారు. శనివారం 14వ వార్డు ఖాజీపుర కాలనీవాసులు ఎమ్మెల్యే పార్థసారథిని కలిసి సమ స్యలు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పార్థసారథి బిజెపి నాయకుడు మధుసూదన శర్మను ఖాజాపుర కాలనీకి వెళ్లి సమస్యలను గుర్తించి మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. దీంతో కాలనీలో ఉన్న డ్రైనేజీ,రోడ్డు,శానిటేషన్ సమస్యలు అద్వాన్నస్థితిలో ఉన్నాయని గుర్తించి కాలనీవాసులతో కలిసి మున్సిపల్ కమీషనర్కి వినతిపత్రం అందచేసినట్లు మధుసూదనశర్మ తెలిపారు. అలాగే కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించిన వెంటనే కమీషనర్కి ఎమ్మెల్యే ఫోన్ చేసి ఖాజీపుర సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధి ఎమ్మెల్యే పార్థసారథితోనే సాధ్యమవు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్భాషా, తాహెర్భాషా,ఇబ్రహీం, వలి,ముస్లిం మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

పగిడ్యాల మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం

పగిడ్యాల, జవనరి 25,ప్రభాతవార్త : పగిడ్యాల మండలంలోని ప్రభుత్వ సచివాల యాల కార్యాలయాల ఆవరణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో కార్యాల సిబ్బందిచేత మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ "భాతరతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ మతం ,జాతి కులం, వర్గం, భాషలేదా ఎటుంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామనీ ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము అనీ సిబ్బందిచేత ఎంపిడిఓ ప్రతిజ్ఞచేయించారు. అదేవిధంగా మండలంలోని నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమికపాఠశాలలో మండల విద్యాశాఖాధికారి మురళీమోహన్రెడ్డి ఆధ్వర్యంలో జాతీఓటర్ల దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం జెరీన, ఉపాధ్యాయురాలు పద్మ, నెహ్రూనగర్ సచివాలయం -1,లో ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, పిఎస్ మల్లికార్జున, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రాథమిక ప్రాథమికోన్నత, జెడ్పీపాఠశాలలో ఆయాపాఠశాలల పేరెంట్స్కమిటీ చైర్మెన్లు జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓటు ప్రాధాన్యత గురించి విద్యార్థులు ఓటర్లకు వివరించారు.

ఫీల్డ్ అసిస్టెంట్ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

:- నల్లబ్యాడ్జీలతో ఫీల్డ్ అసిస్టెంట్లు నిరసన

చిప్పగిరి,జనవరి 25,ప్రభాతవార్త: ఆలూరు మండలం అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ చిప్పగిరి మండల ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎంసి సిబ్బంది నిరసన చేపట్టారు. శనివారం ఉపాధి హామీ ఏపిఓ జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను ఉపాధి పనులకు వెళ్లి వస్తుండగా దారుణంగా కారంపొడి చల్లి వేటకొడవళ్లతో కిరాతకంగా నరకడం ఏమిటని వారు ఆరోపించారు. ఈరన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందనగుర్తి ఆనంద్,తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బాలికలను చదువుకోవడానికి ప్రోత్సహించాలి

:-ఎంఈఓ మొయినుద్దీన్

మంత్రాలయం,జనవరి 25,ప్రభాతవార్త: తలిదండ్రులు, అధికారులు బాలికలను చదువుకోడానికి ప్రోత్సహించాలని ఎంఈఓ మొయినుద్దీన్ అన్నారు.శనివారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని మండల పరిషత్ కార్యాలయంలో కిషోరి వికాసం అనే కార్యక్రమంపై మహిళా పోలీసులు,వెల్ఫేర్ అసిస్టెంట్లకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలను ఉన్నత విద్య చదివేంతవరకు ప్రోత్సాహం చేయాలన్నారు.తద్వారా వారుసొంతంగా ఎదుగుతారన్నారు.అదేవిధంగా బాల్యవివాహాలను చేయకూడదన్నారు.చిన్నయసులోనే వివాహాలు చేయడం వలన అనేక రకాల సమస్యలు వస్తాయన్నారు.డ్రాప్ అవుట్ అయిన విద్యార్థినిలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి,వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని చదువుకొనేందుకు సహకార ం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాఘన్న,ఈఓఆర్డి ప్రభావతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి,కెజిబివి ప్రిన్సిపల్ శాంతి, ఏపిఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్కు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ఆదోని అర్బన్,జనవరి 25,ప్రభాతవార్త: అక్రమ రిజిస్ట్రేషన్కు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్,జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి,మండల కార్యదర్శి కల్లుబావి రాజులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు డాక్టర్ రవికిరణ్ తన ఇంటి స్థలం పక్కన ఖాళీ స్థలం ఉన్నదని ఆధార్ కార్డు మార్పింగ్ చేసి రూ.1కోటి80లక్షలు విలువ చేసే స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని అలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలనే గత నెల డిసెంబరు 31వ తేదీన అమాయకుడైన ఎగ్గటి ఈశ్వరప్ప బ్రతికి ఉన్నా చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అధికార పార్టీ నాయకుల అండదండలతో రూ.కోట్లు విలువ చేసే సాగు భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనా ఆవేదన వ్యక్తం చేశారు. భూకబ్జా నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావడంతో పాటు రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాలన్నారు. ఆదోని సబ్ రిజిస్టర్తో పాటు బాధ్యులను తక్షణమే సస్పెండ్ చేయాలని,అక్రమ రిజిస్ట్రేషన్కు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు బసాపురం గోపాల్,సిపిఐ సహాయ కార్యదర్శి విజయ్,ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు షేక్షావలి,సిపిఐ నాయకులు మెకానిక్ వలి,కొత్తూరు గంగన్న,మన్సూర్ అహ్మద్,ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు అంజిత్గౌడ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ను హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలి

:- ఆలూరు తాలుక మాదాసి-మాదారి కురువ సంఘం సభ్యులు డిమాండ్

ఆలూరు,జనవరి 25,ప్రభాతవార్త: మండల పరిధిలోని అరికెర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ఆలూరు తాలుక మాదాసి-మాదారి కురువ సంఘం తాలుక ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం కొన్ని రోజులుగా వివాదం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారని ఈ ఫీల్డ్ అసిస్టెంట్ నాకు వద్దని వారం రోజుల్లో నేను ఫీల్డ్ అసిస్టెంట్కి రాజీనామా చేస్తానని చెప్పినా కూడా అంతలోనే ఇలాంటి దుర్మార్గమైన పని చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాజకీయ ఆధిపత్యపోరులో భాగంగానే ఇలాంటి నిరుపేదను హత్య చేయడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్నను దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అలాగే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం తరుపున ఒకరికి ఉద్యోగం కల్పించాలని,రూ.కోటి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రంగన్న,ఉపాధ్యక్షుడు బసవరాజు,సహాయ కార్యదర్శి రమేష్,సంఘం నాయకులు హనుమప్ప,గోబీ బసవరాజు,మధు,రమేష్, లింగమూర్తి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అమలుచేయడంలో ప్రభుత్వం విఫలం

నంద్యాల, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయిందని బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బాలుయాదవ్ అన్నారు.శనివారం పీసీసీ అధ్యక్షురాలు వైయస్ శర్మిలమ్మ అదేశాల మేరకు నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలుచేస్తామని ఎన్నికల్లో హామిలు గుప్పించి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందన్నారు కరెంటు బిల్లులు విఫరితంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలు నడ్డి విరిచిందన్నారు. ఉచిత బస్సు, తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామన్న హామిల్లో ఇప్పటివరకు స్పష్టత లేదన్నారు. ఈహామిలు నెరవేర్చకపోతే రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు, ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏఐసిపి కమిటీ మెంబర్ చింతల మోహన్, యాదవ్, చింతలయ్య,చాకలి పుల్లయ్య, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలి

తుగ్గలి,జనవరి 25,ప్రభాతవార్త: విధుల్లో ఉన్న అరికెర ఫీల్డ్ అసిస్టెంట్ కురువ ఈరన్నను హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ఏపిఓ హేమసుందర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలోని ఉపాధి కార్యాలయం నందు టెక్నికల్ అసిస్టెంట్లు,కంప్యూటర్ ఆపరేటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపిఓ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేయించేందుకు వెళుతుండగా ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కురువ బండారి ఈరన్నను దుండగులు అతికిరాతకంగా హత్య చేయడం దారుణమన్నారు. హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు రామకృష్ణ, జయరాముడు, పరిదప్ప, చంద్రశేఖర్, సిఓలు వీరేష్,నరసింహులు,కృష్ణ,ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేటీలు పాల్గొన్నారు.

ఎఐటియుసి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎస్.ఐ

కోడుమూరు,జనవరి 25, ప్రభాతవార్త ః ఎఐటి యుసి కార్మిక సంఘం వారిచే విడుదల చేసిన నూతన సంవత్సర క్యాలెండర్ను శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో కోడుమూరు ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి రాజు, ఎఐటియుసి కార్మిక సంఘం నాయకులు ఎం.రాముడు,మధు తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం మండల నూతన విద్యాశాఖాధికారిగా వీర రాఘవయ్య

రుద్రవరం, జనవరి 25, ప్రభాతవార్తః రుద్రవరం మండలం నూతన విద్యాశాఖాధికారిగా వీర రాఘవయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండల ఎంఈఓగా విదులు నిర్వహిస్తున్న కోటయ్యను పాణ్యం మండలానికే ఉన్నతాధికారులు పరిమితం చేయడంతో ఆయన స్థానంలో ఆళ్లగడ్డ ప్రభుత్వం ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుగా విధులు నిర్వహిస్తున్న తనను ఉన్నతాధికారుల అదేశాల మేరకు రుద్రవరం మండల నూతన విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.శనివారం నూతన మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన వీర రాఘవయ్యను మోడల్ స్కూల్ మరియు కళాశాల ఉపాధ్యాయ బృందం ఎంఈఓను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.

విద్యను కార్పొరేటీకరణ, కాషాయకరణ చేసే దిశగా బిజెపి పూనుకుంటుంది

కర్నూలు విద్య, జనవరి 25, ప్రభాతవార్తః విద్యను కేంద్రీకరణ, కార్పొరేటికరణ, కాషాయకరణ చేసే దిశగా బిజెపి పూనుకుటుందని ఏఐఎస్ఎఫ్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సోమన్న అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే యుసీసీ ముసాయిదా నిబంధనలు తక్షణమే రద్దుచేయాలని, వైస్ ఛాన్సులర్స్ నియామకం గవర్నర్లకు అప్పజెప్పె ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. నూతన జాతీయ విద్యావిధానం 2020లో భాగంగా తీసుకోస్తున్న ఈ ప్రతిపాదనను ఫెడరిజం ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తు రాజ్యాంగం మూల సూత్రాలను బలహీనపరిచేవిధంగా ఈప్రతిపాదనలు ఉన్నాయన్నారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైద్ధాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదాయక సాధనగా హిందుత్వ ప్రచార సాధనలాగ మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ బాష, జిల్లా సహాయ కార్యదర్శులు శరత్కుమార్, రంగస్వామి, థామస్, ఉపాధ్యక్షులు వీరేష్, దస్తగిరి, నగర అధ్యక్షులు అభి పాల్గొన్నారు.

ఓటు చైతన్యమే..రాజకీయ చైతన్యం..

:-ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..

కోసిగి, జనవరి 25, ప్రభాతవార్త: రాజ్యాంగంలో ప్రతి మనిషికి కల్పించిన మహా అద్భుత అవకాశం అనేది ఒక్క ఓటు అని, ఈ ఓటు చైతన్యంతోనే రాజకీయ చైతన్యం వస్తుందని తహశీల్దార్ రుద్రగౌడ్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా శనివారం స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఓటుపై కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురవీధుల గుండా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు..అనంతరం వాల్మీకి సర్కిల్లో ప్రజలకు ఓటుపై అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ఇందులో పరిపాలించే వారిని ప్రజలే ఎన్నుకుంటారని, ఇందుకోసమే ఓటు అనే ఆయుదాన్ని రాజ్యంగా కల్పించిందన్నారు. అయితే ఐదేళ్ల కొక్కసారి జరిగే ఈ ఎన్నికల్లో నాయకులను, మంచి పాలకులను ఎన్నుకునేందుకు ఈ ఓటు వజ్రాయుదంగా పనిచేస్తుందన్నారు. ఈ ఓటు అనేది 18 ఏళ్ల వయస్సు వచ్చిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందే అవకాశం ఉందని, ఈ ఓటు హక్కును పొందిన వారు నోటు కోసం ప్రాకులాడకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని, ప్రలోభాలకు లొంగుకుండా ఓటుతో మంచి పాలకులను ఎన్నుకునే అవకాశం ఈ ఓటుతో ఏర్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఖలీల్ అహ్మద్, నాగేశ్వరీదేవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తిక్కాస్వామి, విఆర్ఓ బలరామ్, పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

:-వైసిపి సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి

మంత్రాలయ ం,జనవరి 25,ప్రభాతవార్త:గత బుధవారం కర్ణాటకలోని సింధనూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయంకు చెందిన మృతుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి అన్నారు. శనివారం డ్రైవర్ కంసాలి శివ,సుజయీంద్ర అనే బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.శివ కుటుంబ సభ్యులకు తక్షణసాయం కింద రూ.10,000 ఆర్థికసాయం చేశారు.అదేవిధంగా శనివారం మృతిచెందిన డ్రైవర్ సంగమేష్ కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియలకు రూ.5000 ఆర్థికసాయం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి,విశ్వనాథ్రెడ్డి, సర్పంచ్ భీమయ్య, ఉపసర్పంచ్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక సంపాదన

వెల్దుర్తి,జనవరి25,ప్రభాతవార్త: వెల్దుర్తి మండలంలోని సూదేపల్లి యూనిట్ గోవర్ధనగిరి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండిస్తున్న పంటలను శనివారం ఫ్రాన్స్ నుంచి వచ్చిన రేణుక, ఆర్వైఎస్ఎస్ నుంచి వచ్చిన మన్మోహన్లు పరిశీలించారు.అనంతరం వారు రైతులతో మాట్లాడి పంటలు పండించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.వని.ఉల్లి,మున అంతరపంటలు,బయోడైవర్సిటీ పంటలు, సరిహద్దు పంటలు,భీజామృతం తదితర వాటిని ఉపయోగించి 365 రోజులు పండించే పంటల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఓ రైతు మాట్లాడుతూ తాను ప్రతి సోమవారం తమ గ్రామం,మండల స్థాయిలోని రైతుసేవా కేంద్రంలో పంటలను అమ్మడం జరుగుతుం దన్నారు.దీంతో తాను రోజుకు రూ.1 వెయ్యిలాగా నెలకు రూ.30వేలు సంపాదించుకోవడం జరుగుతుం దన్నారు.తమ కుటుంబసభ్యులందరు ఆరోగ్యంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎఫ్ఏ అధికారి అబ్దుల్బాసిత్,ప్రాజెక్టు రీసోర్స్ పర్సన్ జనార్ధన,మునిరాజు,ఐసిఆర్పిలు రవి, అయ్యస్వామి, రామక్రిష్ణ,రామక్రిష్ణారెడ్డి, మధు,రామచంద్రుడు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులం పాఠశాల విద్యార్థినీలకు వైద్యపరీక్షలు

--పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్యపనులు...

వెల్దుర్తి,జనవరి5,ప్రభాతవార్త: వెల్దుర్తి పట్టణ సమీపంలోని అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి విద్యార్థినీ రాణికి డెంగ్యూ జ్వరం వచ్చి వెల్దుర్తి సిహెచ్సి వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే.ఈ విషయంపై వైద్యసిబ్బంది,గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు.అంబేద్కర్ గురుకులం పాఠశాలలో శనివారం వైద్యసిబ్బంది,ఆశాకార్యకర్తలతో కలిసి వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. జ్వరం లక్షణాలు ఉన్న 24 విదా ర్థినీలకు మలేరియా వైద్యపరీక్షలు నిర్వహించారు.వారి రక్తనమూనాలు సేకరించారు.అక్కడి వైద్యసిబ్బందికి విద్యార్థినీలకై తగు మందులను ఉంచారు.భోజనం చేసే సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని,జ్వరం తీవ్రమైతే వెల్దుర్తి సిహెచ్సి వైద్యశాలకు వచ్చి వైద్యసేవలు పొందాలని విద్యార్థినీలకు వారు సూచించారు.గురుకులం పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పారిశుద్ధ్యపనులను వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ ఇఓ కె.లక్ష్మీనాథ్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ ఇఓ కె.లక్ష్మీనాథ్,సబ్యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,హెల్త్ సూపర్వైజర్ మోహన్,ఏఎన్ఎం బుచ్చమ్మ,హెల్త్ ఎడ్యుకేటర్ రుక్మిణి,ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మైపర్లో ఘనంగా ఓటర్స్డే అవగాహన కార్యక్రమం

కర్నూలు విద్య, జనవరి 25, ప్రభాతవార్తః కర్నూలు నగరంలోని ఏక్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఓటర్స్ డే అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ పోలీస్ డిఎస్పీ మహాబూబ్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఓటు యొక్క ప్రాధాన్యతను తెలియజేశారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు రాబోయే కాలంలో ఓటును వినియోగించుకొని భావి భవిష్యత్తును నిర్ణయించేది ఓటు హక్కు మాత్రమే అన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఓటు హక్కు నమోదుకు కావాల్సిన అర్హతలు తెలిపారు. అనంతరం విద్యార్థులచే ఓటర్స్ డే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, డా.ఎం రాజ్ కుమార్, రోడ్డ రఘువీర్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మాంసపు విక్రయాలు బంద్

-నగరపాలక ప్రజారోగ్యశాఖాధికారి

కర్నూలు మున్సిపల్, జనవరి 25, ప్రభాతవార్తః గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎలాంటి జంతువులను వధించరాదని నగరపాలక సంస్థ ప్రజారోగ్యధికారి డా.విశ్వేశ్వర్రెడ్డి స్పష్టం చేశారు. కబేళాలు అన్నిరకాల మాంసపు విక్రయ దుకాణాదారులు ఆదివారం దుకాణాలను మూసివేయాలని హోటల్స్, రెస్టారెంట్స్లలో ఎట్టి పరిస్థితుల్లోను మాంసపు విక్రయాలు చేయరాదని తెలిపారు. నగరవ్యాప్తంగా తనిఖీలు జరుగుతాయని ఏవరైనా అమ్మకాలు చేస్తు పట్టుబడినా నిషేదాజ్ఞలు ఉల్లంఘించి అమ్మకాలు చేసినట్లు తమదృష్టికి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి దుకాణాల లైసెన్సును రద్దుచేసి భారీ జరిమాన విధించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యాపారులు సహకరించాలని ప్రజారోగ్యాధికారి కోరారు.

ఓటు ప్రాముఖ్యత గురించి ప్రతిఒక్కరు తెలుసుకోవాలి

హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ షాది ఖానాకు శంకుస్థాపన చేసిన.. మంత్రి ఫరూక్..!

నంద్యాల,జనవరి 25,ప్రభాతవార్త ప్రతినిధి:
న్యాయశాఖ మంత్రిగా ఉంటూ న్యాయవ్యవస్థను అవమానపరిచిన ఫరూక్ న్యాయ పోరాటానికి సిద్ధం.. దౌర్జన్యకారులకు వత్తాసు పలుకుతున్న మంత్రి సాక్షాత్తు న్యాయశాఖ మంత్రిగా ఉన్న ఎన్ఎండి ఫరూక్ సాయిబాబా నగర్ లోని మజీద్ ఏ కుబ్రా మరియు ఈద్గా కబరస్థాన్ డెవలప్మెంట్ సొసైటీ సంబంధించిన కేసు కోర్టులో వ్యాజ్యంలో ఉండగా గౌరవ హైకోర్టు ఇచ్చిన స్టేటస్కో ను న్యాయశాఖ మంత్రి ఉల్లంగిస్తూ ఈనెల 24వ తేదీ షాదీ ఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. దీనిపై మసీద్ ఏ కుబ్రా మరియు ఈద్గా కబరస్థాన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ జరిగిన అన్యాయాన్ని మీడియా సమావేశం నిర్వహించి తెలియజేశారు. 2001 వ సంవత్సరం మజీద్ ఏ కుబ్రా మరియు ఈద్గా ఖాబరస్తాన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేయడం జరిగిందని, అప్పటి అసోసియేషన్ అధ్యక్షుడైన అంజాద్ భాషా సిద్ధికి వ్యవహార శైలి, ఆయన చేస్తున్న దౌర్జన్యాలు ఆగడాలను చూసిన అప్పటి అసోసియేషన్ సభ్యులు నాటి ప్రస్తుత మంత్రిగా ఉన్న ఫరూక్ కు తెలియజేసి వారి సమక్షంలోనే అంజాద్ భాష సిద్ధికి మరియు కరీముల్లాను సొసైటీ నుండి తొలగించడం జరిగింది. అటు తర్వాత అంజాద్ బాషా సిద్ధికి మరియు కరీముల్లాలు అదే పేరున ఒక ఫేక్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని సొంత ఇంటిలో కార్యాలయాన్ని ద్వార కార్యకలాపాలు చేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా అంజాద్ బాష సిద్ధికి మరియు కరీముల్లాలు 2021 సంవత్సరం నందు మజీద్ ఎ కుబ్రా మరియు ఈద్గా ఖాబరస్తాన్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులతో గొడవపడి ఆధిపత్యం చెలాయించాలన్న ఉద్దేశంతో దౌర్జన్యాలకు బెదిరింపులకు దిగి గాయపరచడం జరిగిందని ప్రస్తుత అసోసియేషన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ విషయంపై నంద్యాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో పలుమార్లు వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా 2023 వ సంవత్సరం గౌరవ హైకోర్టు స్టేటస్కోను ఇవ్వడం జరిగిందన్నారు. అయినా కూడా అంజద్ భాష సిద్ధికి మరియు కరీముల్లాలు 2024 సంవత్సరం సొసైటీ సభ్యులపై అక్రమ కేసులను నమోదు చేయించి ఎనిమిది కుటుంబాలను ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులు పెట్టారన్నారు. అలాగే అసోసియేషన్ కార్యాలయ తాళాలను పోలగొట్టి సంబంధిత డాక్యుమెంట్లను నగదును తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నాడు . అయితే 2025 సంవత్సరం జనవరి 24వ తేదీ ప్రస్తుత న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అయిన ఎన్ఎండి ప్రస్తుతమున్న షాదిఖానను తొలగించి ఆస్థానంలో మరో నూతన షాది ఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. న్యాయశాఖ మంత్రిగా ఉంటున్న ఫరూక్ గౌరవ హైకోర్టు ఇచ్చిన స్టేటస్కో ను ఉల్లంఘించి ఈ విధంగా చేయడం అన్యాయమని వాపోయాడు. ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి మజీద్ ఏ కుబ్రా మరియుగా ఖబరస్థాన్ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రస్తుత అసోసియేషన్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ పేర్కొన్నారు. అసోసియేషన్ తరపున అనేక అభివృద్ధి కార్యక్రమాలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని వాటిని ఓర్వలేక తమపై ఇలా దౌర్జన్యాలు సృష్టించడం, ఆధిపత్యం చలాయిస్తున్న దౌర్జన్యకారులకు మంత్రి ఫరూక్ వత్తాసు పలకడం సరికాదని అన్నారు.

అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తాం

– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, జనవరి 25, ప్రభాతవార్తః
ఆళ్లగడ్డ తాలూక లోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఓబులంపల్లె గ్రామంలో రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, అలాగే యాదవాడ గ్రామంలో ఉశేన్బాష ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ నూతన సీసీ రోడ్ల శిలాఫలకాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు ఎక్కడా లేని అభివృద్ధి ఇప్పుడు జరుగుతుందని అందుకు ప్రజలందరు సంతోషపడుతున్నారన్నారు. అభివృద్ధి చేయాలంటే టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పవన్ కళ్యాణ్ గ్రామాల్లో అభివృద్ధి పనులు మొదలుపెట్టాలన్న ఉద్దేశంతో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో ప్రతి మండలానికి రూ.2 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. రూ.2 కోట్లు సరిపోవని కలెక్టర్కు నిధుల పెంపు గురించి లేఖరాయడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ తాలూకకు 240 వర్కులకు రూ.14.46 కోట్లు మంజూరు కాగ ఇందులో 211 పనులు పూర్తి అవ్వడం జరిగిందని కేవలం 29 పనులు మాత్రమే

పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడ త్వరలో పూర్తిచేస్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్ నిధులు కూడ కొట్టేసి వీధి లైట్లు కూడ వేసుకోలేని స్థితిలో ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ సర్పంచ్, టిడిపి సర్పంచ్ అని చూడకుండా నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఓబులంపల్లెకు రూ.40లక్షలు, యాదవాడకు రూ.17 లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందని వీటితో పాటు ఆళ్లగడ్డ తాలూక లోని అన్ని చోట్ల సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని ఆమె తెలిపారు. టిడిపి నాయకులు గౌరు రామకృష్ణారెడ్డి, కట్టుబడి ఉశేన్బాష, గూడ చిన్న నరసింహులు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది

: 18ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోండి
: ఓటు హక్కును సమర్ధవంతముగా సద్వినియోగము చేసుకోండి

నంద్యాల, జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి
ప్రజాస్వామ్యంలో అత్యత విలువైన ఓటు హక్కును ప్రతి ఓటరు సమర్ధవంతముగా సద్వినియోగము చేసుకోవాలని జాయింట్ కలెక్టరు సి.విష్ణుచరణ్ పిలుపు నిచ్చారు. శనివారము కలెక్టరేట్ని పిజిఆర్యస్ హాల్లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవము వేడుకలో జేసి పాల్గొని ప్రసంగించారు. ఈయనతో పాటు డిఆర్ఓ రామునాయక్ నంద్యాల, అత్మకూరు, డోన్రెవెన్యు డివిజనల్ అదికారులు విశ్వనాద్ నాగజ్యోతి నరసింహులు డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీదరరెడ్డిస్పెషల్ డిప్యూటి కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భముగా జాయింట కలెక్టరు సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సమర్ధవంతముగా సద్వినియోగము చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన మన దేశంలో బారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు ప్రతి సంవత్సరము జనవరి 25వ తేదిన జాతీయ ఓటర్లు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1947సంవత్సరములో మన దేశంతో పాటు అఫ్రికన్,ఏఫియన్ దేశాలకు కూడా స్వాతంత్రము వచ్చినప్పటికి బారతదేశంలో ఉన్నటువంటి అతి పెద్ద ప్రజాస్వామ్యం ఏ దేశానికి లేదని ఇందుకు దేశ పౌరులుగా మనందరము గర్వపడాలన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బారత ఎన్నిన్నల సంఘం కృషి ప్రశంసనీయమని జేసి తెలిపారు. 1950లో బారత దేశ జనాబా 30కోట్లు అయినప్పటికి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోకూడా బారత ఎన్నికలసంఘం శాంతియుతంగా సమర్ధవంతముగా ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిందన్నారు. బ్యాలెట్ పత్రాలకు బదులుగా 2003-2004 సంవత్సరములో ఈవీయంలను ప్రవేషపెట్టి పట్టిష్టవంతముగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ఎన్నికలను నిర్వహిస్తోందని జేసి తెలిపారు. 75సంవత్సరాల క్రితం బారత ఎన్నికల సంఘం స్థాపించబడి తనదైన శైలీలో మెరుగులు దిద్దుకుంటూ 99 కోట్ల మంది ఓటర్లు ఉన్నప్పటికిప్రశాంతంగా ఎన్నికలు పూర్తి చేసి ప్రజాస్వామ్య ప్రతిష్టతకు దేశ పౌరులుగా గర్వపడాలన్నారు. 18సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటర్ల జాబితాలో నమోదు కావాలని సూచించారు. అనంతరము యువ ఓటర్లకు సినియర్ సిటిజినులకు ఎపిక్ పంపినీ చేశారు. అంతకుముందు ప్రజాస్వామ్య దేశవంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని ఓటకు హక్కుకు వినియోగించుకోవాలరని ప్రజలందరి చేత జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈకార్యక్రమంలో జిల్లాదికారులు ఏఈఆర్ఓలు పాఠశాల విద్యార్థులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మంత్రాలయం పీఠాధిపతి

– అదుపుతప్పి పడిపోయిన కారు
– ప్రత్యేక వాహనంలో భక్తులను తరలించిన పీఠాధిపతి

కల్లుదేవకుంట(మంత్రాలయం),జనవరి 25,ప్రభాతవార్త:
మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శనివారం మానవత్వాన్ని చాటుకున్నారు. దూరప్రాంతమైన కర్ణాటక నుండి శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కారులో వస్తున్న భక్తులకారు కల్లుదేవకుంట గ్రామ సమీపంలో అదుపుతప్పి రోడ్డుపక్కలో పడిపోయింది.అయితే పీఠాధిపతి మంత్రాలయం నుండి ఎమి మ్మగనూరు వెళుతూ కారుబోల్తా పడిన సంఘటనను గమనించాడు.వెంటనే తనకారును ఆపి సంఘటనా స్థలానికి వెళ్ళి భక్తులను పరామర్శించాడు.ప్రమాద విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.భక్తులకు ప్రాణాపాయం తప్పినట్లు పీఠాధిపతి తెలుసుకున్నారు.శ్రీమఠం తరుపున ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటుచేసి శ్రీమఠానికి పంపించారు.పీఠాధిపతి మానవత్వం చాటుకోవడంతో గ్రామ ప్రజలు,భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

కత్తి కన్నా..కలం మిన్న..!

– వార్త క్యాలెండర్లను ఆవిష్కరించిన మున్సిపల్ కమీషనర్ కృష్ణ

ఆదోని,జనవరి 25,ప్రభాతవార్త
కత్తి కన్నా..కలం మిన్న..అని మున్సిపల్ కమీషనర్ కృష్ణ అన్నారు. శనివారం ఆదోని డివిజన్ వార్త ఇంచార్జ్ భీమా ఆద్వర్యంలో వార్త 2025నూతన క్యాలెండర్లను మున్సిపల్ కమీషనర్ కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్త పత్రిక ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం,అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ పత్రికారంగంలో అంచెలంచెలుగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ రిపోర్టర్ కుమారస్వామి,శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

హత్య రాజకీయాలు మానుకొని అభివృద్ధికి బాటలు వేయాలి

– హత్యకు గురైన బండారు ఈరన్నకు నివాళులర్పించిన జిల్లా వైసీపీ నేతలు

ఆలూరు రూరల్, జనవరి25, ప్రభాతవార్త:
ఆలూరు మండలంలోని అరికెర గ్రామంలో శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ బండారు కురువ ఈరన్న హత్యకు గురైన విషయం తెలిసిందే. శనివారం కర్నూలు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఎస్.వి.మోహన్రెడ్డి, ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి గ్రామానికి చేరుకుని ఈరన్న భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్వి మోహన్రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలకు సహకరించడం దారుణమన్నారు. అరికెర గ్రామంలో వైసీపీ సానుభూతి పరుడు హత్య జరగడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇలాంటి హత్య రాజకీయాలు కూటమి ప్రభుత్వం మానుకొని జిల్లా అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు ఆలూరుకు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ను నియమించి అభివృద్ధికి బాటలు వేసేలా చూడాలని తెలిపారు. అలాగే మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతు ఈరన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆ

కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలన్నారు. అలాగే ఈ రాష్ట్రంలో హత్య రాజకీయాలు మానుకొని రాష్ట్రాభివృద్ధి కోసం పరిపాలన చేయాలన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు మీ పై ఎంతో నమ్మకంతో 164 మంది శాసనసభ్యులను, 21 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించారని ఇలాంటి మెజార్టీ మీకిచ్చిన ఇలాంటి హత్య రాజకీయాలు చేయడం హేయమైన చర్య అని వారన్నారు. అలాగే మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. అలాగే ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ ఇంతటి దారుణమైన ప్రభుత్వం ఎప్పుడు చూడలేదని ఆ కుటుంబానికి వైసీపీ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అలాగే జగన్మోహన్రెడ్డితో మాట్లాడి పార్టీ తరుపున ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. అయితే దీనికి కారకుడైన వీరభద్ర గౌడ్ తనయుడు గిరి మల్లేష్ గౌడ్ను ప్రధాన ముద్దాయిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వారి తరుపున కుటుంబానికి రూ.50లక్షలు ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక ముందు ఏ వైసీపీ కార్యకర్తకైనా, ఆలూరు నియోజకవర్గ ప్రజలకైనా కూటమి ప్రభుత్వం నుండి ఏదైనా ఇబ్బంది జరిగిందంటే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అర్ధరాత్రైనా నాకు ఫోన్ చేస్తే వెంటనే అక్కడికి వచ్చి సమస్యను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మండల వైసీపీ కన్వీనర్ కురువెల్లి మల్లికార్జున, కో కన్వీనర్ అరికెర వీరేష్, వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం లీడర్ రాజు, ఎస్టీసెల్ నియోజకవర్గ అధ్యక్షులు పెట్రోల్బంకు కిషోర్, పత్తికొండ రాజు, వార్డుమెంబర్ వరుణ్, వార్డుమెంబర్ గౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే రైతులకు సమయపాలనతో విద్యుత్ సరఫరా చేస్తాం

: ఆత్మకూరు విద్యుత్ శాఖ ఏఈ గోవింద్ సబ్ స్టేషన్ లో చిన్న తప్పిదాల వల్ల సమయపాలన లోపం

సరఫరా అందిస్తాం **ఆత్మకూరు జనవరి 25 ప్రభాతవార్త** ఆత్మకూరు మండలంలో రైతులకు సరైన సమయపాలన పాటిస్తూ రైతులకు తమ పంట పొలాలకు సాగునీరు కోసం 9 గంటల విద్యుత్ పాత పద్ధతిలోనే సరఫరా చేసే విధంగా చొరవ తీసుకుంటామని ఆత్మకూరు మండలం విద్యుత్ శాఖ ఏఈ గోవిందు శనివారం ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు రైతులు తెల్లవారుజామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పంట పొలాలలో విద్యుత్ సరఫరా ఇబ్బందికరంగా ఉంది అనే విషయాన్ని పలువురు రైతులు ప్రభాతవార్త దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని వెంటనే ఆత్మకూరు విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లగా గత మూడు రోజుల నుంచి రైతులు పంట పొలాలకు సాగునీటికి విద్యుత్ కష్టాలు ఉండడం వాస్తవమేనని గుర్తు చేశారు త్వరలోనే సమయపాలన పాటిస్తూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రైతుల పంట పొలాలకు విద్యుత్ అందించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని వివరించారు ఏవైనా రైతుల సమస్యలు ఉంటే విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని పత్రిక ముఖంగా తెలియజేశారు

క్యూకాంప్లేక్స్ను పరిశీలించిన ఈఓ శ్రీనివాసరావు

శ్రీశైలంప్రాజెక్టు,జనవరి25,ప్రభాతవార్త
శ్రీశైలక్షేత్రంలో జరుగబోవు మహాశివారాత్రి బ్రహ్మోత్సవాలకు క్యూలైన్ల నిర్వహణలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహాణాధికారి ఎం.శ్రీనివాసరావు అధికారులను అదేశించారు. క్యూలైన్లలో తోక్కిసలాటలు లేకుండా వుండేందుకు తగు ముందసు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.క్యూకాంప్లేక్స్లో దర్శనానికి వేచిఉండే భక్తులకు నిరంతరం మంచీనీళ్లు,అల్పాహరం అందజే యాలని అన్నారు.అదే విధంగా వృద్దులకు,దివ్యాంగులకు మరియు చండిబిడ్డ తల్లులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని పేర్కన్నారు.ఈ ఏడాది శీఘ్రదర్శనం మరియు అతిశీఘ్రదర్శనం టికెట్ల కౌంటర్లు వేరువేరుచోట్ల ఏర్పాటు చేయాలన్నారు.ఉచిత దర్శనం క్యూలైన్లును రధశాల నుంచి ప్రారంబించాలన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో క్యూకాంపేక్స్ నందు మొత్తం 16 కంపార్టుమెంట్ల ద్వారా ఉచిత దర్శనానికి అవకాశం కల్పించ బడుతుందని చెప్పారు.భక్తులు ఆయా క్యూలైన్లను గుర్తించేందుకు వీలుగా అన్నీ క్యూలైన్ల వద్ద కూడా అవసరమైన మేరకు సూచిక బోర్డులు ఉండలన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈలు నరసింహారెడ్డి, మురళీకృష్ణ,ఏఈఓ జి.స్వాములు,శ్రీశైలప్రభ సంపాదకుడు డా.సి.అనిల్కుమార్,డిఈఈ చంద్రశేఖర్శాస్త్రి,పర్యవేక్షకురాలు టి.హిమబిందు,సహాయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

నిరంజన్ అనే యువకుడు సూసైడ్ లెటర్ కలకలం..

: డ్రోన్ కెమెరాలతో అన్వేషణ చేస్తున్న ఆత్మకూరు అర్బన్ సీఐ
: ఆచూకీ కోసం నల్లమల్లలో జల్లాడ పట్టిన పోలీసు బలగాలు

ఆత్మకూరు జనవరి 25 ప్రభాతవార్త : పట్టణానికి చెందిన నిరంజన్ వలి అనే యువకుడు బెట్టింగ్ యాప్ లకు బానిస అయ్యి కూరుకుపోయి సూసైడ్ లెటర్ రాసి శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిపోయాడు.బెట్టింగ్ యాప్ లో 13 లక్షల రూపాయలు పోగొట్టుకోవడంతో తను సూసైడ్ చేసుకుంటున్నానంటూ 6 పేజీల లెటర్ రాసి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని ఇంటి నుండి పోవడంతో తల్లిదండ్రులు బంధువులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి యువకుడు కోసం శనివారం ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో అర్బన్ సీఐ డి రాము డ్రోన్ కెమెరాలతో గాలింపు చర్యలు చేపట్టారు.ఆ యువకుడు రాసిన లెటర్ ప్రకారం బెట్టింగ్ యాప్ లకు బానిసను అయ్యానని బెట్టింగ్ వల్ల తీవ్ర అప్పులు చేయడం వల్ల గతంలో పలుమార్లు తన తండ్రి అప్పులు తీర్చాడని, మళ్లీ అప్పులు చేశానని తన తండ్రికి మొహం చూపించలేనని బంధువుల దగ్గర ఉన్న బజాజ్ కార్డులలో వారికి తెలియకుండా డబ్బులు తీసుకుని నెల నెల చెల్లిస్తున్నానని అయితే ఒక్క నెల చెల్లించకుండా కస్టమర్లకు ఫోన్ వెళుతుందని,అప్పుడు కస్టమర్కు తెలియకుండా డబ్బులు వాడుకున్న సంగతి వారికి తెలుస్తుందని, అప్పుడు నాకు జైలు శిక్ష పడుతుందని కావున నేను ఆత్మహత్య చేసుకుంటున్నానని రాశాడు అలాగే ప్రతి నెల ఎల్ఐసి చెల్లిస్తున్నానని నేను చనిపోయిన తర్వాత ఎల్ఐసి డబ్బులు వచ్చిన తర్వాత అందరూ అప్పులు తీర్చాలని లెటర్లో రాసి ఇంటి నుండి వెళ్లిపోయాడు. అయితే నేను చనిపోయిన తర్వాత ఎవరికీ సూసైడ్ అని చెప్పవద్దని, సూసైడ్ అని చెప్తే ఎల్ఐసి డబ్బులు రావని ప్రమాదం ద్వారా చనిపోయానని చెప్పాలని లెటర్లో రాసి మరి వెళ్ళాడు. ఏడు నెలల క్రితం నిరంజన్ వలికి వివాహం అయింది. ప్రస్తుతం భార్య గర్భవతిగా ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని నిరంజన్ కోసం నల్లమల అడవి ప్రాంతం తెలుగు గంగ రిజర్వాయర్ పలు ప్రాంతాలలో గాలింపు చర్యలు పోలీసులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు

హత్యా రాజకీయలు మంచిపద్ధతి కాదు

– మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి

మంత్రాలయం,జనవరి 25,ప్రభాతవార్త:
రాష్ట్రంలో హత్యా రాజకీయాలు మంచిపద్ధతి కాదని మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం ఆయన రాంపురంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు మండలం అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ బండారి ఈరన్నను దారుణంగా హత్యచేయడం చాలా దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి జిల్లాలోని వైసిపి నాయకులపై దాడులు అధికమయ్యాయన్నారు. కక్షపూరిత రాజకీయాలు చేయాలంటే 2019 నుండి 2024 వరకు ఎక్కడకూడా టిడిపి నాయకులపై దాడులు చేయలేదన్నారు.వైసిపి ప్రభుత్వం దాడులను ప్రోత్సహించలేదన్నారు. ఉద్యోగాలు,పదవుల విషయాల్లో సామరస్యంగా చర్చించుకొని సాధించుకోవాలి గాని ఇలా దాడులకు పాల్పడి హత్యలు చేయడం మానుకోవాలన్నారు.ఈరన్న హత్యకేసు నిందితుడిని వెంటనే అరెస్తుచేసి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈరన్న కుటుంబానికి వైసిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

పాపం పసికందు..!

కోవెలకుంట్ల, జనవరి 25,ప్రభాతవార్త : కోవెలకుంట పట్టణంలోని సంత పేటలో సాయంత్రం ఇంటి సమీపంలో డ్రైనేజి కాలువలో అప్పుడే పుట్టిన పసికందును గుర్తు తెలియనివ్యక్తులు పారవేశారు .దీనిని గమనించిన స్థానికులు డ్రైనేజి నుండి పసికందును అసుపత్రికి తరలించారు అక్కడికి చేరుకునే లోపే పససికందు మృతి చెందడంతో విక్కి ఫౌండేషన్ నిర్వహకులు అంత్యక్రియలు చేశారు.

ప్రమాదవశాత్తు పత్తిపంట దగ్ధం

– రూ.2 లక్షలు ఆస్థినష్టం
– ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు

వగరూరు(మంత్రాలయం),జనవరి 25,ప్రభాతవార్త:
మండల పరిధిలోని వగరూరు గ్రామంలో ప్రమాదవశాత్తు పత్తి దగ్ధమైన సంఘటన శనివారం జరిగింది.వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ హుసేని అనేరైతు తమపొలంలో వేసిన పత్తిని ఇంటిలో నిల్వవుంచాడు. మధ్యాహ్న సమయంలో ఇంటిలో నుండి పొగలు రావడంతో గమనించి స్థానికులు రైతుకు సమాచారం ఇచ్చారు.వ్యవసాయ పనులకు వెళ్ళినరైతు ఇంటికివచ్చి చూసేసరికి ఇంటిలో ఉన్న పత్తిమొత్తం కాలిపోయింది.ఈ పత్తివిలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని రైతు తెలియజేశారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతు,గ్రామస్తులు కోరుతున్నారు.

లతను సన్మానించిన బీసీ ఇందిరారెడ్డి

బనగానపల్లె, జనవరి25, ప్రభాతవార్త:
బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జ్ లత ప్రకృతి వ్యవసాయంలో బాగా రాణించడంతో జనవరి 22వ తేది బెంగుళూరులో జైవిక్ ఇండియా అవార్డు లతకు అందజేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి శనివారం లతను స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శాలువ కప్పి సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రకృతి వ్యవసాయంలో లత మరెన్నో అవార్డులు తీసుకురావాలని ఆమె సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జ్ లత మాట్లాడుతూ నేను 2016 సంవత్సరం నుండి ప్రకృతి వ్యవసాయం చేపట్టడం జరిగిందని తెలిపారు. అలాగే మా పొలంతోపాటు ఇతర పొలాన్ని కౌలుకు తీసుకుని ప్రకృతి వ్యవసాయం

చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే నేను ప్రకృతి వ్యవసాయం చేస్తూ మిగతా రైతులను కూడా ప్రోత్సహిస్తూ వారితో కూడా చేయించడం జరిగిందని తెలిపారు. నన్ను గుర్తించి జైవిక్ ఇండియా అవార్డు నాకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే శనివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి నన్ను సన్మానించడం, అభినందించడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, యాగంటిపల్లె యామ విశ్వనాథరెడ్డి, పెద్దస్వామి, కుళాయిస్వామ